GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

రెయిన్ అలర్ట్

రాష్ట్రంలో 3 రోజుల పాటు వర్షాలు

టి మీడియా, మార్చి 31, హైదరాబాద్ బ్యూరో:

మండుతున్న ఎండలతో ఉక్కపోత కారణంగా సతమతమవుతున్న ప్రజలకు వాతావరణశాఖ చల్లని కబురందించింది. భూ ఉపరితలం వేడక్కడం కారణంగా తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్? వాతావరణ కేంద్రం తెలిపింది. ఏప్రిల్? 1 తేదీ నుంచి మూడో తేదీ వరకు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఏప్రిల్? 4వ తేదీన వర్ష ప్రభావం తక్కువగా ఉంటుందని ఐఎండీ తెలిపింది.

ఆ జిల్లాలో వర్షం కురిసే అవకాశం

వర్షాల కారణంగా ఏప్రిల్? 2, 3 తేదీల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 3-4 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని హైదరాబాద్? వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్?, నిర్మల్?, కుమురం భీం, నిర్మల్?, నిజామాబాద్?, కామారెడ్డి, మహబూబ్?నగర్?, వనపర్తి, జోగులాంబ గద్వాల్?, వికారాబాద్? తదితర జిల్లాల్లో వర్షం కురిసే అవకాశముందని తెపింది. పలుచోట్ల ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని వెల్లడించింది.

హైదరాబాద్‌లో వాన్ గార్డ్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్

- సీఎం రేవంత్ రెడ్డితో ప్రతినిధులు సమావేశం
- పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

టి మీడియా,మార్చి 31, హైద్రాబాద్ బ్యూరో:

ప్రపంచంలోని ప్రఖ్యాత ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ 'వాన్‌గార్డ్' హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. వాన్‌గార్డ్ మన దేశంలో నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం.జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తో వాన్‌గార్డ్ ప్రతినిధి బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ , ఐటీ డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్ గారు, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జూన్ కౌచర్ గారు, జీసీసీ - వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు.ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు వాన్‌గార్డ్ తెలిపింది. రాబోయే 4 సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులనునియమించుకోవాలనిలక్ష్యంగానిర్ణయించింది.వాన్‌గార్డ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులతో నిర్వహిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు సేవలు అందిస్తోంది. హైదరాబాద్ లో వాన్‌గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్వేవేషన్? హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమేనియమించుకోవాలని ప్రణాళికను సిద్ధం చేస్తోంది. హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుకు వాన్‌గార్డ్ ముందుకు రావటం సంతోషకరమైన పరిణామంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభనుఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని వివరించారు.జీసీసీ నెలకొల్పడానికి ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు ముఖ్యమంత్రి గారు భరోసా ఇచ్చారు. వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు హైదరాబాద్ అనుకూలమైన వాతావరణం కలిగి ఉందని కంపెనీ సీఈవో సలీం రాంజీఅభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్‌ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నామని తెలిపారు.

తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ టెక్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదే

- కంచ గచ్చిబౌలి భూములపై టీజీఐఐసీ
- తమదేనని కోర్టు ద్వారా రూపించుకుందని వెల్లడి

టి మీడియా, మార్చి 31, హైదరాబాద్ బ్యూరో:

హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై టీజీఐఐసీ కీలక ప్రకటన చేసింది. ఆ 400 ఎకరాల్లో కేంద్రీయ విశ్వవిద్యాలయానికి అంగుళం భూమి కూడా లేదని స్పష్టం చేసింది. కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను దెబ్బతీయదని తెలిపింది. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి, పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొంది. ప్రాజెక్ట్‌ను వ్యతిరేకించే కొందరు రాజకీయ నాయకులు, విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించింది. 400ఎకరాలు అటవీ భూమి అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీజీఐఐసీ వెల్లడించింది. ఆ భూమి రెవెన్యూ రికార్డుల్లోనూ ప్రభుత్వ భూమిగానే ఉందని స్పష్టం చేసింది. ప్రపంచస్థాయి ఐటీ మౌలిక వసతులు, అనుసంధానత పెంపు, తగినంత పట్టణ స్థలాల లభ్యతకు ప్రస్తుత ప్రాజెక్టు కట్టుబడి ఉందని టీజీఐఐసీ స్పష్టం చేసింది.

స్పందించిన కేటీఆర్

గచ్చిబౌలి భూముల విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పటికైనా నోరు విప్పాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. భూముల వ్యవహారంపై ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన పశ్చిమ హైదరాబాద్‌లో 400 ఎకరాల విలువైన లంగ్ స్పేస్ లాంటి స్థలాన్ని నాశనం చేస్తూ నిరంకుశంగా గ్రీన్ మర్డర్‌కు

పాల్పడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ బుల్డోజర్లు, జేసీబీలు తిరుగుతోంటే సాయం కోసం నెమళ్లు కేకలు వేస్తున్నాయని పేర్కొన్నారు. కొన్ని వీడియోలను కూడా జతపరిచారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పుడు కూడా మాట్లాడకపోతే ఎలా అని కేటీఆర్ ప్రశ్నించారు.

గ్రీన్ మర్డర్ జరుగుతోంది

తెలంగాణలో గ్రీన్ మర్డర్ జరుగుతోందంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ సామాజిక మాధ్యమం ఎక్స్?లో పోస్టు చేశారు. బీఆర్ఎస్ కోత, కాంగ్రెస్ కోతలు మరింత లోతుగా ఉన్నాయన్నారు. కాళేశ్వరం కోసం బీఆర్ఎస్ 25 లక్షల చెట్లకు గొడ్డలిపెట్టి, హరితహారం ముసుగులో కోనోకార్పస్?ను బహుమతిగా ఇచ్చిందన్నారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన హరిత విధ్వంసంలో కాంగ్రెస్ చేరిందని విమర్శించారు. అదే గొడ్డలి, కొత్త చేతులని పేర్కొన్నారు. తెలంగాణను పరిపాలించడం లేదు, కానీ అటవీ నిర్మూలన మాఫియాలో బందీగా ఉందన్నారు.

యువతిపై సామూహిక అత్యాచారం..

పోలీసుల అదుపులో ఆరుగురు నిందితులు

టి మీడియా,మార్చి 31, నాగర్‌కర్నూల్:

జిల్లాఊర్కొండమండలంలోఈదారుణంచోటుచేసుకుంది.అసలేంజరిగిందంటే..మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఓ యువతి తన బంధువుతో కలిసి ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట ఆంజనేయ స్వామి ఆలయంలో మొక్కులు తీర్చుకోవడానికి శనివారం సాయంత్రం వచ్చింది. స్వామివారిని దర్శించుకున్న అనంతరం రాత్రి ఆలయం ప్రాంగణంలోనే నిద్ర చేయాలనుకున్నారు. ఈ క్రమంలో యువతి కాలకృత్యాలు తీర్చుకునేందుకు సమీపంలోని గుట్ట ప్రాంతంలోకి వెళ్ళింది. ఆమె వెంట బంధువు కూడా వెళ్లారు.అక్కడే ఉన్న 8 మంది యువకులు యువతి వెంట వచ్చిన బంధువుపై దాడి చేశారు. అనంతరం అతడి కాళ్లు, చేతులు కట్టేశారు. అనంతరం యువతిని గుట్ట ప్రాంతంలో నిర్మానుష్య చోటుకు తీసుకువెళ్లి యువకులు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఉరుకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. నిందితులను ఊర్కొండ పేటకు చెందిన 8 మందిగా గుర్తించారు. యువతిపై అఘాయిత్యానికి పాల్పడిన వారిలో ఆరుగురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. మరో ఇద్దరి జాడ కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

మయన్మార్ ఆఫ్టర్ షాక్స్

- 1700 దాటిన డెత్ టోల్
- ముమ్మరంగా రెస్క్యూ ఆపరేషన్

టి మీడియా, మార్చి 31ఢిల్లీ :

మయన్మార్‌లో భూకంప విలయంలో మరణించిన వారి సంఖ్య 1700 దాటింది. ఈ ఘటనలో దాదాపు 3,400 మంది గాయపడ్డారు. ఇంకా 300మంది ఆచూకీ తెలియరాలేదని అధికారులు పేర్కొన్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వేలాది మందిని రక్షించేందుకు పెద్దఎత్తున సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. భూకంపం వచ్చి రెండు రోజులు గడుస్తున్న నేపథ్యంలో శిథిలాల కింద చిక్కుకుపోయిన వారి పరిస్థితిపై ఆందోళన కొనసాగుతోంది. మరోవైపు అనేక ప్రాంతాలకు సహాయక బృందాలు చేరలేదని సమాచారం. దీంతో మృతుల సంఖ్య భారీగా ఉండొచ్చని అంచనా. ఇదిలా ఉండగా, వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటం వల్ల దుర్గంధం మొత్తం వ్యాపిస్తున్నట్లు సమాచారం.

చేతులతోనే గాలింపు

భూకంపం వల్ల ముఖ్యంగా మాండలేలో భారీ భవనాలు, ఆధ్యాత్మిక, పర్యటక ప్రదేశాలతోపాటు అనేక మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వంతెనలు కూలిపోవడం, రోడ్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందిగా మారింది. దీంతో భారీ పరికరాలు లేకుండానే రంగంలోకి దిగిన స్థానికులు, ఉత్త చేతులతోనే శిథిలాలను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

వీధుల్లోనే నిద్ర

రెండు రోజులుగా వరుస భూ ప్రకంపనలు మయన్మార్‌వాసులను హడలెత్తిస్తున్నాయి. వరుస ప్రకంపనల కారణంగా దెబ్బతిన్న ఇళ్లు పూర్తిగా కూలిపోయే ప్రమాదం ఉందనే భయాలు స్థానికుల్లో నెలకొన్నాయి. దీంతో 15 లక్షల జనాభా ఉన్న మాండలేలో చాలావరకు ప్రజలు రాత్రి వేళల్లో వీధుల్లోనే నిద్రపోతున్నారు. ఆదివారం మధ్యాహ్నం 5.1 తీవ్రతతో మరోసారి భూకంపం రావడం వల్ల స్థానికులు కలవరపాటుకు గురయ్యారు.

'వారు బతకడం కష్టమే'

ఇక ఈ భూకంపం ధాటికి థాయ్‌లాండ్‌లో కుప్పకూలిన 33 అంతస్తుల నిర్మాణ భవనంలో చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే, వారు బతికుండే అవకాశాలు చాలా తక్కువని బ్యాంకాక్ పోలీసులు వెల్లడించారు. ఇప్పటివరకు బయటకు తీసిన వారిలో ఎవరూ ప్రాణాలతో లేరన్నారు. శిథిలాలను పూర్తిగా తొలగించేందుకు కనీసం రెండు నెలల సమయం పడుతుందన్నారు. ఇప్పటివరకు థాయ్‌లాండ్‌లో 18 మంది మరణించగా, 32 మంది గాయపడ్డారు. అయితే, భారీ అంతస్తు కుప్పకూలిన ఘటనకు సంబంధించి అక్కడ పనిచేస్తున్న 83 మంది ఆచూకీ తెలియరాలేదని అధికారులు తెలిపారు.

ఉమ్మడి జిల్లాలో పర్యటించిన మాజీ ఎంపీ నామ

- మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, మెచ్చా హాజరు

టి మీడియా,మార్చి31,ఖమ్మం:

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పర్యటించారు. అందులో భాగంగా అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పాల్గొన్నారు. ముందుగా ములకలపల్లి మండలం సూరంపాలెం గ్రామం లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు సోదరుడు రమేష్ దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలసి పాల్గొని రమేష్ చిత్రపటానికి పూలు వేసి నివాళ్ల అర్పించి మోరంపూడి అప్పారావు తో పాటుగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గం, సత్తుపల్లి పట్టణం లో గాదే సత్యనారాయణ, రూరల్ మండలం తాళ్లమడ గ్రామానికి చెందిన మందలపు సుబ్బారావు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి వెళ్లి పరామర్శించారు. అలానే వేంసూరు మండలం, ధూళ్ల కొత్తూరు గ్రామానికి చేరుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పలపాటి సుబ్బారావు దశదిన కర్మ కార్యక్రమం లో స్థానిక మండల నాయకులతో కలసి పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి నివాళ్ల అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, అవినేని శేషయ్య, కనకమేడల సత్యనారాయణ, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మధిర టౌన్ నాయకులు, మొండితోక జైకర్, రంగశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవరావు, గొడ్డేటి మాధవరావు,తన్నీరు రవి, బిఆర్ఎస్ నాయకురాలు వగ్గేలా పూజ, ములకలపల్లి మాజీ ఎంపీపీ మట్ల నాగమణి, చంద్రుగొ%శీ%డ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దారా వెంకటేశ్వరావు(బాబు), అన్నపురెడ్డిపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ నరకుళ్ల సత్యనారాయణ, చంద్రుగొండ టౌన్ పార్టీ అధ్యక్షులు సురా వెంకటేశ్వరరావు, మండల నాయకులు, భూపతి రమేష్, పంకాయల పాటి బాబురావు, పోషం హనుమంతరావు, నల్లమల వెంకట నారాయణ,నరకుళ్ల వాసు, సిహెచ్ రామరాజు, అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు భారత రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకటేశ్వరరావు, వీరబోయిన అప్పారావు, దమ్మపేట మండల కార్యదర్శి దొడ్డా రమేష్, మండల నాయకులు చీకటి రామయ్య, బేతిని నాగేశ్వరావు, మన్నెం అప్పారావు, తాటి బొజ్జి, బాల శ్రీనివాసరావు, దొడ్డా శ్రీరామ్ మూర్తి, అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులుకాసాని చంద్రమోహన్, మందపాటి రాజమోహన్ రెడ్డి కోటూరి మోహన్ యూఎస్ ప్రకాష్ రావు, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కూసంపూడి మహేష్, యాగంటి శ్రీనివాసరావు, సత్తుపల్లి మాజీ జెడ్పిటిసి కూసంపూడి రామారావు, కృష్ణారెడ్డి, పుచ్చకాయల శంకర్ రెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, మిరియాల ప్రసాద్, కూరపాటి చెన్నారావు మేడా వెంకటేశ్వరరావు, మండడపు ఆశోక్ కుమార్, లగడపాటి శ్రీను, పాల్గొన్నారు.

పెంచిన ఛార్జీలు అమలులోకి

టి మీడియా, మార్చి 31, హైదరాబాద్ బ్యూరో:

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీలను పెంచినట్లు ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థ తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఔటర్ టోల్ ఛార్జీలను స్వల్పంగా పెంచుతున్నట్లు వెల్లడించింది. పెరిగిన ఛార్జీలు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. వివిధ రకాల వాహనాలను ఆరు కేటగిరిలుగా విభజించి టోల్ ఛార్జీలను నిర్ణయించారు. కారు, జీపు, వ్యాన్ లైట్ వెహికిల్స్?కు ప్రతి కిలోమీటరుకు 10 పైసలు పెంచగా, మినీ బస్, ఎల్?సీవీ వాహనాలకు ప్రతి కిలో మీటరకు 20పైసలు పెంచారు.

టోల్ వసూలు చేస్తున్న ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా

దీంతో ఈ టోల్ ఛార్జీ రూ.2.34 నుంచి రూ.2.44కు పెరిగింది. మినీ బస్, ఎల్‌సీవీలకు కిలో మీటర్‌కు రూ.3.77 నుంచి రూ.3.94కు పెంచారు. 2 యాక్సిల్ బస్సులకు కిలో మీటర్లకు రూ.6.69 నుంచి రూ.7కు పెంచారు. భారీ సైజు వాహనాలకు కిలో మీటరుకు రూ.15.09 నుంచి రూ.15.78కి చేరింది. భారీ వాహనాలకు కిలో మీటరుకు 70 పైసలు పెంచినట్లయింది. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ప్రస్తుతం ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థ టోల్ వసూలు చేస్తోంది.

గ్రోత్ కారిడార్ నిర్వహణకే

కొత్త టోల్ రేట్లు, నెలవారీ, రోజువారీ పాసులకు సంబంధించిన ఛార్జీల వివరాలను హెచ్‌ఎండీఏ వెబ్?సైట్?లో సంప్రదించవచ్చని సూచించింది. హెచ్‌ఎండీఏ పరిధిలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ నిర్వహణలో ఉండే ఓఆర్ఆర్?ను ఐఆర్?బీ సంస్థ 30 ఏళ్ల కాలానికి లీజుకు తీసుకుంది. నిబంధనల ప్రకారం ఏటా 5 శాతం వరకు టోల్ ఛార్జీలను పెంచుకునే వెసులుబాటు ఆ సంస్థకు ఉంది. అందులో భాగంగా పెంచిన కొత్త ఛార్జీలను రేపటి నుంచి అమల్లోకి రానున్నట్లు ఐఆర్?బీ ప్రకటించింది.

14న జాతీయ సెలవు దినం

- కేంద్రం కీలక నిర్ణయం

టి మీడియా, మార్చి 31,న్యూఢిల్లీ:

డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ జయంతి రోజు ఏప్రిల్ 14న ఎట్టకేలకు కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ హాలిడేగా ప్రకటించింది. సమాజానికి, రాజ్యాంగానికి ఆయన చేసిన కృషికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం మార్చి 28 (శుక్రవారం) ఈ మేరకు ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ కేంద్ర సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు పెట్టారు. రాజ్యాంగ నిర్మాత, సమాజంలో సమానత్వం కోసం కొత్త శకాన్ని స్థాపించిన బాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటినట్లు తన %శ% ఖాతాలో పోస్ట్ చేశారు. బీఆర్ అంబేద్కర్ జయంతిని జాతీయ సెలవుదినంగా ప్రకటించడం పట్ల ప్రధాని మోదీ అంకిత భావం గుర్తించాలని ఆయన అన్నారు. దేశ ప్రజల మనోభావాలను

మిగతా 3లో..



నేటి నుండి నియమాలు మార్పు

- యూపీఐ, ఆదాయపు పన్ను బ్యాంకుల వరకు

టి మీడియా, మార్చి 31ఢిల్లీ :

ఏప్రిల్ 1 నుండి అనేక నియమాలు అమలు కానున్నాయి. ఇది మీ జేబుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఈ మార్పులలో క్రెడిట్ కార్డులకు సంబంధించిన అప్‌డేట్‌లు, పొదుపు ఖాతాలకు సంబంధించిన నియమాలు, ఏటీఎంల నుండి డబ్బు ఉపసంహరించుకునే ఛార్జీలు, అనేక ఇతర మార్పులు ఉన్నాయి. మీరు ఈ ముఖ్యమైన మార్పులను విస్మరిస్తే, తరువాత మీరు నష్టాలను చవిచూడాల్సి రావచ్చు.

గ్యాస్ ధరలు:

నిత్యావసర వస్తువుల్లో ఒకటైన గ్యాస్ సిలిండర్ ధరలు అంతర్జాతీయ ముడి చమురు ధరలపై ఆధారపడి ఉంటాయి. ఈ ధరలను ప్రతి నెల ఒకటో తేదీన సవరిస్తుంటారు. ప్రతి నెలా 1వ తేదీ రాగానే ధరలు తగ్గుముఖం పడతాయోమోనని సామాన్య ప్రజలు కొండంత ఆశతో ఎదురుచూస్తారు. అయితే ఏప్రిల్‌లో 1న గ్యాస్ ధరల్లో మార్పులు ఉండే అవకాశం ఉంది.



డెబిట్ కార్డులో మార్పు:

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏప్రిల్ 1, 2025 నుండి అమలు చేయనున్న రూపే డెబిట్ సెలెక్ట్ కార్డ్‌కు సంబంధించి పెద్ద మార్పులు చేయబోతోంది. ప్రజల ఆధునిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్డును రూపొందించారు. ఇందులో ప్రయాణం, ఫిట్‌నెస్, వెల్నెస్, ఇతర అవసరాలు కూడా ఉన్నాయి. విమానాశ్రయ లాంజ్ యాక్సెస్, బీమా కవర్‌కు సంబంధించిన మార్పులు కూడా ఉంటాయి.

బ్యాంకు కనీస బ్యాలెన్స్

ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇతర బ్యాంకులు కూడా తమ కనీస బ్యాలెన్స్ నియమాలను మార్చబోతున్నాయి. ఖాతాలో నిర్వహించాల్సిన కనీస బ్యాలెన్స్ మీ ఖాతా ఉన్న సెమీ అర్బన్, గ్రామీణ లేదా నగరంపై ఆధారపడి ఉంటుంది. నిర్దేశించిన కనీస బ్యాలెన్స్‌ను నిర్వహించనందుకు మీరు జరిమానా చెల్లించాల్సి రావచ్చు.

పాజిటివ్ పే సిస్టమ్ అమలు: లావాదేవీ భద్రతను పెంచడానికి, అనేక బ్యాంకులు పాజిటివ్ పే సిస్టమ్ ను ప్రవేశపెడుతున్నాయి. రూ.5,000 కంటే ఎక్కువ చెక్కు చెల్లింపులకు ఈ వ్యవస్థకు ధృవీకరణ అవసరం. ప్రాసెస్ చేయడానికి

మిగతా 3లో..

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్రమాలకు చెక్

- స్థానికంగా ఉన్నవారికి మాత్రమేసరకులు
- పక్కదారి పడుతున్నాయని ఆరోపణలు

2లో..

అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్రమాలకు చెక్

- స్థానికంగా ఉన్నవారికి మాత్రమేసరకులు
- పక్కదారి పడుతున్నాయని ఆరోపణలు

టి మీడియా, మార్చి 31ఢిల్లీ :

అంగన్‌వాడీ కేంద్రాల్లో సరకులు పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ సమస్యను సరిదిద్దే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. అందులో భాగంగా చేపట్టిన లబ్ధిదారుల ముఖ గుర్తింపు హాజరు ప్రక్రియ సత్ఫలితాలు ఇస్తోందని అధికారులు అంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యతో పాటు, బాలింతలు, గర్భిణులకు కూడా పౌష్టికాహారం అందిస్తున్నారు. లబ్ధిదారులకు అందించే బాలామృతం వంటి వివరాలను పోషణ్ ట్రాకర్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. దీనితో పాటు ముఖ గుర్తింపును కూడా చేపడుతున్నారు. ఈ యాప్ ప్రక్రియలో భాగంగా వారి ఫొటో, ఆధార్ కార్డు నెంబరు, మొబైల్ సంఖ్య నమోదు చేస్తున్నారు. వెంటనే లబ్ధిదారుడి సెల్?ఫోన్?కి వచ్చిన ఓటీపీని ఎంటర్ చేస్తే ఈ ప్రక్రియ పూర్తి అవుతుంది.

స్థానికంగా ఉన్నవారికే అంగన్‌వాడీ సరకులు

అంగన్‌వాడీ కేంద్రాల్లో సేవలను మరింత పారదర్శకంగా ఉంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. రోజూ పౌష్టికాహారంలో భాగంగా బియ్యం, నూనె, పప్పు, గుడ్డు, ఆకుకూరలు, బాలామృతం, కుర్‌కురే వంటివి అందిస్తున్నారు. అమలు చేస్తున్న ముఖ గుర్తింపు హాజరు ప్రక్రియతో సరకులు పక్కదారి పట్టకుండా ఉంటుంది. నేరుగా లబ్ధిదారులకే అందే అవకాశం ఉంటుంది. స్థానికంగా ఉండని లబ్ధిదారులకి అంగన్‌వాడీ కేంద్రాల్లో సరకులు తీసుకనే అవకాశం ఉండదు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు :

ఈ విషయమై విడతల వారీగా శాఖాపరంగా శిక్షణను ఇచ్చారు. ఇప్పటికే సీడీపీవోలకు, సూపర్‌వైజర్లకు ఆన్‌లైన్ ద్వారా అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి పూర్తి చేశారు. అంతా బాగానే ఉన్నా పోషణ్ అభియాన్, పోషణ్ ట్రాకర్, ఎన్‌హెచ్‌టీఎస్ లాంటి యాప్‌లతో పాటు తాజాగా ముఖ గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది.అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణతోపాటు ప్రతి ప్రక్రియ ఇంటర్నెట్?తో అనుసంధానమై ఉంది. ఈ సందర్భంలో సామర్థ్యం తక్కువ కలిగిన మొబైల్? సాంకేతిక పరమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని కొందరు అంగన్‌వాడీలు చెబుతున్నారు.

తగ్గిన టోల్ రుసుములు

- అర్ధరాత్రి నుంచి హైవేపై అమలులోకి

టి మీడియా, మార్చి 31,న్యూఢిల్లీ: :

హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాలకు టోల్ ఫీజును తగ్గిస్తూ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుంది. తగ్గిన టోల్ ఫీజులు మార్చి 31 అర్ధ రాత్రి నుంచి అమలులోకి రానున్నాయి. హైదరాబాద్–విజయవాడ (65) జాతీయ రహదారిపై తెలంగాణలోని యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఏపీలో చిల్లకల్లు (నందిగామ) వద్ద మొత్తంగా 3 టోల్‌ప్లాజాలు ఉన్నాయి.

పంతంగి టోల్ ప్లాజా

అత్యధికంగా పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, వ్యాన్‌లు, జీపులకు ఒక వైపు ప్రయాణానికి రూ.15, ఇరువైపులా కలిపి రూ.30, తేలికపాటి కమర్షియల్ వాహనాలు ఒక వైపు ప్రయాణానికి రూ.25, ఇరువైపులా కలిపి రూ.40, బస్సు, ట్రక్కులకు ఒక వైపు ప్రయాణానికి రూ.50, ఇరువైపులా కలిపి రూ.75 వరకు తగ్గించారు.టోల్ రుసుములో 25 శాతం రాయితీ : చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద అన్ని వాహనాలకు కలిపి ఒక వైపునకు రూ.5, ఇరువైపులా కలిపి రూ.10 చొప్పున మాత్రమే అతి తక్కువగా తగ్గించారు. 24 గంటలలోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు టోల్ రుసుములో 25 శాతం రాయితీ లభించనుంది. 2026 మార్చి 31 వరకు అంటే ఏడాది పాటు తగ్గిన టోల్ ధరలు అమలులో ఉండనున్నట్లు ఎన్?హెచ్?ఏఐ పేర్కొంది.ఎన్‌హెచ్‌ఏఐ అధీనంలోకి రావడంతో : యాదాద్రి జిల్లా దండుమల్కాపురం నుంచి ఏపీలోని నందిగామ వరకు 181.5 కిలోమీటర్లను జీఎమ్మార్ కాంట్రాక్ట్ సంస్థ రూ.1,740 కోట్లతో బీఓటీ పద్ధతిలో నాలుగు వరుసల రహదారిని నిర్మించింది. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై మూడు టోల్ ప్లాజాల వద్ద 2012 డిసెంబరులో టోల్ ఫీజు వసూళ్లు ప్రారంభమయ్యాయి. 2024 జూన్ 31 వరకు జీఎమ్మార్ సంస్థ టోల్ వసూళ్లు, రహదారి నిర్వహణను పర్యవేక్షించింది.

ఎన్‌హెచ్‌ఏఐ చేపడుతున్నందునే

గతేడాది జులై 1 నుంచి టోల్ వసూళ్లను ఎన్‌హెచ్‌ఏఐ ఏజెన్సీల ద్వారా చేపట్టింది. జీఎమ్మార్ సంస్థ ఉన్నప్పుడు ఏడాదికోసారి టోల్ రుసుములను పెంచుకునేందుకు ఈ ఒప్పందం ఉండేది. ఇప్పుడు స్వయంగా ఎన్‌హెచ్‌ఏఐ టోల్ వసూళ్లను చేపడుతున్నందున టోల్ రుసుములను తగ్గిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది.

ఘనంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణం

టి మీడియా, మార్చి 31 ఖమ్మం :

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో పురోహితులుచే పూజా కార్యక్రమం సంస్థ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, శ్రీమతి డాక్టర్ వి.విజయలక్ష్మి గారు నిర్వహించినారు. పురోహితుల వారిచే పంచాంగ శ్రవణం విచ్చేసిన సభ్యులకు వినిపించారు. రాశి ఫలాలు ఈ సంవత్సరము లో జరిగే లాభనష్టాలు మరియు ఆరోగ్య విషయాలు మొదలగు వాటి గురించి పురోహితులు వివరించి చెప్పారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యులు వివాహము జరిగి 50 వసంతాలు (గోల్డెన్ జూబ్లీ చేసుకున్న 22మంది దంపతులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. 155 మంది సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం గావించినారు. ఈ కార్యక్రమంలో సాదినేని జనార్దన్ రావు, ఆర్ రవీంద్రరావు, జి.సూర్యప్రకాష్ రావు, ఎం శ్రీహరి, జల్లా వెంకటేశ్వర్లు, ఏ గోవర్ధన్ రావు, కేదాసు నరసయ్య, జి నాగేశ్వరరావు అనాసి రాధాకృష్ణ, తాత రాఘవయ్య ఇంకా కార్యవర్గ సభ్యులు సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. అనంతరం విచ్చేసిన సభ్యులకు తీర్థ ప్రసాదములు యోగ సభ్యులు పంచి పెట్టినారు.

కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే

టీ మీడియా, మార్చి 31, వనపర్తి బ్యూరో:

ఏప్రిల్ 27 న మహబూబ్ నగర్ పట్టణం లోని ఎం,బి,సి మైదానంలో నిర్వహించనున్న పూలే – అంబేద్కర్ 5వజాతర కర పత్రాలు ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. మహబూబ్ నగర్ పట్టణం లోని అంబేద్కర్ కళాభవన్ లో పూలే – అంబేద్కర్ జాతర కర పత్రాలు ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పూలే– అంబేద్కర్ జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడ తూ పూలే – అంబేద్కర్ 5వజాతర ను విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. జాతర కార్యక్రమానికి ప్రాముఖ్య సినీ రచయిత నిర్మాత హీరో సామాజిక ఉద్యమ నేత ఆర్ నారాయణ మూర్తి , ప్రొఫెసర్ కాసిం ఏపూరి సోమన్న, గిద్దె రాంనర్సయ్య మరి ఎందరో ఈ కార్యక్రమంలో పాలుపంచు కోబోతున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బోయపల్లి నర్సింహులు, వేంకట స్వామి, సామెల్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరసనోళ్ల బాలరాజు,గువ్వ లక్ష్మణ్, యాదగిరి నాయక్, జంగయ్య, మాసయ్య, ఆది విష్ణు, విద్యావతి, బాబమ్మ, కృష్ణమ్మ, గంగమ్మ, నర్సింహులు, మ్యాతరి మధు, ఎం జె వినోద్, ఎన్ ఆంజనేయులు, కేశవులు రాజు , ఎర్రమన్ను బాలరాజు మాదిగ, ఆది శ్రీనివాసులు మాదిగ, పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

టి మీడియా, మార్చి 31, పెనపాక ప్రతినిధి:

పవిత్ర రంజాన్ సందర్భంగా ఆదివారం అశ్వాపురం మండల కేంద్రంలోని మంచికంటినగర్ ఈద్గాలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో ఈద్-ల్-ఫితర్ నమాజును ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా మత గురువు మాట్లాడుతూ రంజాన్ నెలలో ఖురాన్ గ్రంథం ఆవిష్కరించిందని, ఈనెల 1000 నెలల్లో చేసుకున్న పుణ్యాలతో సమానమని, అతి పవిత్రమైన రంజాన్ నెలలో ముస్లిం సోదరులందరూ అత్యంత కఠోరమైన ఉపవాస దీక్ష చేసి, తమ పాపాల నుండి విముక్తి కొరకు అల్లాను ప్రార్థిస్తారని అన్నారు. మహమ్మద్ ప్రవక్త సూచించిన సద్ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని,అందులో భాగంగా నమాజు, రోజా,ఫిత్రా, జకాత్, వివిధరిగా దానధర్మాలు చేయాలని,పరమత సహనాన్ని పెంపొందించాలని, ఎదుటివారితో సోదర భావంతో మెలగాలని,వారిపై జాలి,కరుణ,దయ, చూపించాలని సూచించారు. అనంతరం ముస్లిం సోదరులందరూ ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జామా మసీద్ కమిటీ సభ్యులు మత గురువు, మత పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిజాంపేట్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

టీ మీడియా, మార్చి31,మేడ్చల్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ రంజాన్ పండుగ సందర్భంగా నిజాంపేట్ ఈద్గా వేడుకలలో చైర్మన్ సయ్యద్ సలీమ్, అధ్యక్షులు ఖాన్, ఉపాధ్యక్షులు ఎండీ అంజద్ ఆహ్వానం మేరకు ప్రత్యక పార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి గారు, కోలన్ జీవన్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దుమ్ము ధూళి నుండి కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి

టి మీడియా, మార్చి 31, పెనపాక ప్రతినిధి:

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామస్తులు దుమ్ము ధూళి నుండి కాపాడాలని కోరుతూ, సోమవారం పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లను కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామంలో 50 సంవత్సరాలుగా నివసిస్తున్నామని, రోజుకి సుమారు 700 వందన ఇసుక లారీలు, బొగ్గు టిప్పర్లు, విపరీతంగా తిరగడం వలన వచ్చే దుమ్ము దూళికి రాజుపేట గ్రామస్తులకు శ్వాసకోత సమస్యలు ఏర్పడి గ్రామ ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నామని, భారీ వాహనాల కారణంగా పిల్లలు వృద్దులు రోడ్డు దాటే పరిస్థితి లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, గతంలో సింగరేణి అధికారులతో మాట్లాడితే రోజు రోడ్లపై వాటర్ కొట్టిస్తామని చెప్పిన మాటను మరిచారని తెలిపారు. సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే సింగరేణి అధికారులతో మాట్లాడి, రోడ్లపై నీళ్లు చల్లిస్తామని హామీ ఇచ్చారు.

పదవి విరమణ పొందుతున్న అధికారి

టీ మీడియా,మార్చి 31,గోదావరిఖని :

రామగుండం ఏరియా 1,జియం కార్యలయం పర్సనల్ డిపార్ట్ మెంట్ నందు విధులు నిర్వహించి సోమవారం తో పదవి విరమణ పొందుతున్న బంగారు సారంగపాణి,సీనియర్ పిఒ రిని రామగుండం ఏరియా -1 జియం కార్యలయం సమావేశ హాలు నందు వారికి ఆర్జీ.1 జియం డి.లలిత్ కుమార్ పూలమాలలు,శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసి వారు చేసిన పనులను కొనియాడారు.ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ... వారు క్రమశిక్షణతో,స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని,పదవి విరమణ అనేది అనివార్యమని,ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని,వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు.అనంతరం వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్,ఏరియా ఇంజనీర్ డి.వి.రావు,సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి క్రాంతి,ఎఐటియుసి ప్రతినిది రాజు,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ పిఒ హనుమంత రావు, శ్రవణ్,అధికారులు కుమార స్వామి,ధన లక్ష్మి బాయి,సాయి ప్రసాద్,వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం

టి మీడియా, మార్చి 31, మేడ్చల్ :

జీడిమెట్ల డిపో పరిసర ప్రాంతములలో నివసించే ప్రజలకు తెలియ చేయునది ఏమనగా 01/04/2025 మంగళవారం రోజు సాయంత్రం 4 గంటల 5 గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యకమము నిర్వహించబడును. అని డిపోమే నేజర్ కే. ఆంజ నేయులు ఒక ప్రకటన చేసినారు . ఆర్టీసీ బస్సు సర్వసు సేవలకు సంబంధించిన సమస్యలు, సలహాలు తెలిపే అందుకే ఈ నెంబర్ 9959226150 సంప్రదించగలరని ఇట్టి కార్యక మము సద్వినియోగం చేసుకోవాలని, విజ్ఞప్తి చేశారు.

నిరుపేద పెళ్లికి సమతా ఫౌండేషన్ చేయూత

టి మీడియా,మార్చి 31, గోదావరిఖని :

కులాంతర,మతాంతర వివాహాలు చేసుకున్నప్పుడే మనుషుల మధ్య సమానత్వం ఏర్పడుతుందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన నిరుపేద యువకుడు మహేష్(బీసీ) గోదావరిఖని గాంధీనగర్ కు చెందిన నిరుపేద యువతి రత్నకుమారి(ఎస్సీ) ని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నారు. వారి వివాహ వేడుకలకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ ఐదు వేల రూపాయల ఖర్చుతో 50 మందికి పెళ్ళి భోజనాలు ఏర్పాటు చేశారు.ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన వారి వివాహ రిసెప్షన్ వేడుకలకు దుర్గం నగేష్ తమ ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరై నూతన దంపతులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో,సుఖ సంతోషాలతో పదికాలాలపాటు చల్లగా వర్ధిల్లుతూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆశీర్వదించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు తమ వంతు సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు.నేడు పెళ్లి చేసుకునే యువతి యువకుడు నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో పెళ్లి భోజనాలు ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులు లక్ష్మీనారాయణ, నంబయ్య,సమతా ఫౌండేషన్ సభ్యులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్,చందనగిరి శివ ప్రసాద్,ఆత్రం హరీష్, గూడూరు లవన్ కుమార్, ఇందిరమ్మ కాలనీ మహిళలు,వధూవరుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పార్థివ దేహానికి నివాళులర్పించిన చిన్నారెడ్డి

టీ మీడియా, మార్చి 31, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా పెబ్బేర్ మండల్ సుగూరు గ్రామంలో మాజీ ఎంపీటీసీ నాగమ్మ భర్త బాలయ్య మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నాగమ్మ , బుచ్చన్న లను ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఇంటి పెద్ద దిక్కును కోలిపోవడం బాధ కలిగిన విషయమని ఆ బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని మనోధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

టీ మీడియా, మార్చి 31, వనపర్తి బ్యూరో :

మనలో సోదర భావాన్ని పెంపొందించేలా ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుంది.యావత్ తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి. రంజాన్ పర్వదినం సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని తెలిపారు. రంజాన్ మాసంలో ఆచరించి ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ పర్వదినం రోజున ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని చిన్నారెడ్డి ముస్లిం సోదరులకు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి కమ్మర్ మియా, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా,జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు అడ్వకేటర్ కిరణ్ , వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాగి అక్షయ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏఐపిసి అధ్యక్షుడు నాగార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,వనపర్తి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అనిష్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు ,మణిగిల్ల బాల్ రాజు, వేనా చారి,వెంకటేశ్వర్ రెడ్డి, చీర్ల జనార్దన్ , ఆసిఫ్ , అబ్దుల్లా, నందిమల్ల సందీప్ , ముస్లిం సోదరులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.1,01,116 విరాళం

టి మీడియా, మార్చి 31, పినపాక ప్రతినిధి:

అశ్వాపురం మండల పరిధిలోని మల్లెలమడుగులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ ఆలయ నిర్మాణానికి, అదే గ్రామానికి చెందిన కందుల రమేష్- పద్మాలయ దంపతులు 1,01,116 రూపాయలు విరాళం ప్రకటించారు. అందులో భాగంగా, సోమవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు 30,116 రూపాయలు అందజేసి, 71 వేల రూపాయల విలువైన మకర తోరణం చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

బార్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవం

టి మీడియా,మార్చి 31, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం సాయంత్రం 7 గంటలకు వనపర్తి కోర్టు ఆవరణలో వనపర్తి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం కలదు.ఈ కార్యక్రమంలో డి కిరణ్ కుమార్ ప్రభుత్వ న్యాయవాది అధ్యక్షులుగా, కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి ఎం.ఆర్ సునీత ,డిస్టిక్ లీగల్ సెక్రటరీ రజిని ,సీనియర్ సివిల్ జడ్జ్ కవిత ,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ రవికుమార్ , ప్రధమ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీలత ,ద్వితీయ జూనియర్ సివిల్ జడ్జ్ జానకి ,తెలంగాణబార్‌అసోసియేషన్ గౌరవ సభ్యులు, తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహ రెడ్డి , తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్ , తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డి ,తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ కొండారెడ్డి ,తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ గిరిధర్ రావు, సీనియర్ న్యాయవాదులు పాల్గొనబోతున్నారని డి .కిరణ్ కుమార్ ప్రభుత్వ న్యాయవాది తెలిపారు.

మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి

టీ మీడియా, మార్చి 31, వనపర్తి బ్యూరో :

శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కే రంగస్వామి అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. అతని కి మెరుగైన వైద్యం కోసం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రెండు లక్షల ఎల్ఓసి కాంగ్రెస్ నాయకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్, గ్రామ వైస్ ప్రెసిడెంట్ రామరాజు, మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ , వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

టీ మీడియా మార్చి 31 దేవరకద్ర

దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో శ్రీ వీరప్పయ్య స్వామి దేవాలయంలో కలశాల పూజ, విగ్రహాల పునఃప్రతిష్ట పూజా మహోత్సవంలో సతి సమేతంగా పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. అనంతరం దేవరకద్ర బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జియంఆర్.

తక్కువ బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- ప్రావీణ్యం పొందిన తాపీమేస్త్రీ"
- భవన నిర్మాణ కార్మికులుగా మహిళలకు శిక్షణ

టి మీడియా, మార్చి 31,మహబూబ్‌నగర్:

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తోంది. కానీ లక్షల సంఖ్యలో ఇళ్లను నిర్మించాలంటే అందుకు తగ్గట్టు నిర్మాణ కార్మికులు కావాలి. కార్మికుల కొరత లేకుండా చేసేందుకు మహిళా తాపీమేస్త్రీలను ప్రభుత్వం రంగంలోకి దించుతోంది. రాష్ట్రంలోనే తొలిసారిగా మహబూబ్ నగర్ జిల్లాలో 40 మంది మహిళలు తాపీమేస్త్రీలుగా శిక్షణ తీసుకుంటున్నారు.

న్యాక్ సహకారంతో మహిళలకు శిక్షణ

ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించి తమ కంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారు. భవన నిర్మాణ ధరలు మండిపోతున్న ప్రస్తుత తరుణంలో మహిళలే తాపీ మేస్త్రీలుగా మారి ఇంటి నిర్మాణాలకు సిద్ధమవుతున్నారు. ఐదు లక్షల బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసేలా రాష్ట్రంలోనే తొలిసారిగా మహబూబ్‌నగర్ జిల్లాలో 40 మంది మహిళలకు శిక్షణ ఇస్తున్నారు. కలెక్టర్ విజయేందర్ బోయి ఆధ్వర్యంలో న్యాక్ సహకారంతో ఈ శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి.తక్కువ బడ్జెట్?లో ఇంటిని నిర్మించే విధంగా : గతంలో భవన నిర్మాణ కూలీలుగా పనిచేసిన అనుభవం ఉన్న మహిళలను ఎంపిక చేశారు. వీరికి తక్కువ బడ్జెట్‌లో ఇంటిని ఎలా నిర్మించాలో శిక్షణలో వివరించారు. ఆరు రోజుల పాటు మార్కింగ్, బేస్ మెంట్, పిల్లర్, స్లాబ్ నిర్మాణంపై

మహిళలకు శిక్షణ అందించారు. ఆరు రోజుల శిక్షణలో భాగంగా ఇంటి నిర్మాణంలో ఎలా ఖర్చు తగ్గించుకోవచ్చో మహిళా మేస్త్రీలకు నేర్పించారు. స్టీలు, సిమెంట్, ఇటుక, ఇసుకను ఏ మోతాదులో వినియోగించాలో తెలియజేశారు. నాణ్యతతో కూడిన నివాస యోగ్యమైన ఇంటిని ఎలా నిర్మించవచ్చో నేర్పించినట్లు పేర్కొన్నారు.ఇంతకు ముందు ఎప్పుడూ నేను ఈ పనికి వెళ్లలేదు. వ్యవసాయం పనులకు పోయేదాన్ని. ఇక్కడకు వచ్చాక ఇందిరమ్మ ఇళ్లు ఎలా కట్టాలో నేర్చుకున్నాను. పునాది ఎట్లా తీయాలి, సిమెంట్ ఎంత పడుతుంది? పిల్లర్లు ఎట్లా వేయాలి? ఎంత ఖర్చు అవుతుందనే విషయాలను నేర్చుకున్నాను"- శిక్షణ పొందిన మహిళమరింత మందికి ఉపాధి కల్పిస్తాం : భవన నిర్మాణ రంగంతో సంబంధం లేకపోయినా తమను గుర్తించి తమ కాళ్ల మీద తాము నిలబడేలా చేశారని మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇళ్లనే కాకుండా నిరుపేదల ఇళ్లను సైతం తక్కువ బడ్జెట్‌లో నిర్మించి ఇస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మేస్త్రీగా తాము ఉపాధి పొందుతూనే మరింత మందికి పని కల్పిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత

ప్రభుత్వం ఏ పథకం తీసుకు వచ్చినా మహిళలకే అధిక ప్రాధాన్యత ఇస్తోందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం మేస్త్రీ శిక్షణ మాత్రమే కాకుండా మహిళలకు సిమెంట్ ఇటుక తయారీ కేంద్రాలు, సెంట్రింగ్ పరికరాలు సైతం అందించనున్నట్లు వెల్లడించారు. వినూత్న ఆలోచనతో ముందుకు వచ్చిన కలెక్టర్ విజయేందిర బోయి ప్రయత్నాన్ని ఆయన అభినందించారు. ఆరు రోజుల శిక్షణలో భాగంగా మహిళలకు రోజుకు 300 చొప్పున స్టైఫండ్, రక్షణ సామగ్రి సైతం ఇచ్చారు. శిక్షణ అనంతరం ధ్రువపత్రాలను సైతం అందించనున్నారు.

దాశరథి సాహితీ పురస్కారం

- అందుకున్న బండారు సునీత

టీ మీడియా, మార్చి 31 ,ఆత్మకూరు :

పాలమూరు కవన వేదిక కోఆర్డినేటర్, ప్రముఖ కవయిత్రి , అమరచింత ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు బండారు సునీత, దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాల సందర్భంగా సాహితీ పురస్కారం అందుకున్నారు. సాహితీ కళావేదిక, తెలంగాణ వికాస సమితి సంయుక్త ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన దాశరథి శత జయంతి ఉత్సవాలలో భాగంగా వ్యవసాయ శాఖ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ బండారు సునీతను శాలువా, మెమెంటో తో న్ మా ని ం చా ం ు . ఉపాధ్యాయురాలుగా ఉత్తమ విధులు నిర్వహిస్తూనే సమాజానికి ఉపయోగపడే చక్కని రచనలు చేస్తున్న బండారు సునీత నేటి యువతకు ఆదర్శమని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు కోయి కోటేశ్వరరావు, సినీ గేయ రచయిత తిరునగరి శరత్ చంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే

టీ మీడియా, మార్చి 31, దేవరకద్ర:

దేవరకద్ర మండల కేంద్రంలో గల ఈద్గా వద్ద రంజాన్ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని, ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.అనంతరం వెంకట నర్సింహులు మీసేవ ను ప్రారంభించి, శు భాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జియంఆర్.

మతసామరస్యానికి ప్రతీకంగా రంజాన్

టీ మీడియా, మార్చి 31, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని మెకానిక్ శ్రీను కార్యాలయంలో 22వ వార్డు ముస్లిం సోదరులకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపిన ప్రజా నాయకులు మెకానిక్ శ్రీను . పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మెకానిక్ శ్రీను వారి కార్యాలయం లో ముస్లిం సోదరులను కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మెకానిక్ శ్రీను మాట్లాడుతూ రంజాన్, ఉగాది పండుగలు ఒకేరోజు రావడం శుభసూచికం అని ఇది మత సామరస్యానికి ప్రతీకంగా నిలుస్తుందని అన్నారు. 22 వ వార్డు ప్రజల సంక్షేమం కోసం ఏళ్ల వేళల కృషి చేస్తానని మెకానిక్ శ్రీను అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సత్తార్, వాజీద్ అలీ ఖాన్, సాజిద్ అలీఖాన్, మజీద్,ఆమెర్ వెంకటేష్, నాగన్న తదితరులు పాల్గొన్నారు

పట్టుబడిన పేకాటరాయుళ్లు

టీ మీడియా ,మార్చి 31 ,నర్వ :

నర్వ గ్రామ శివారులోని బోయపాటి నర్సిములు పొలం దగ్గర పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు ఎస్ఐ నర్వ, సిబ్బందితో వెళ్లి రైడ్ చేయగా అక్కడ పారిపోవుటకు ప్రయత్నించిన వ్యక్తులను పట్టుకొన్నారు. జయప్రకాశరెడ్డి,చంద్రయ్య, భాజానగౌడ్ నర్సిములు, బోయ లక్సమ య్య, రాజారెడ్డి లను పట్టుకొన్నారు. నాలుగు బైకులు, నాలుగు సెల్ ఫోన్లు పేకాట ముక్కలు, 1,080 రూపాయలు పట్టుకొని సీజ్ చేసి,అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేశానని ఎస్సై కుర్మయ్య తెలిపారు.

టేకులగూడెంలో పర్యటించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

టీ మీడియా, మార్చి31,సింగరేణి(కారేపల్లి):

కారేపల్లి మండలం టేకులగూడెంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సోమవారం పర్యటించారు. టేకులగూడెంలో ధ్వజస్తంభ ప్రతిష్టకార్యక్రమానికి రావాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆహ్వానం మేరకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ గ్రామానికి వచ్చి వేడుకలో పాల్గొన్నారు. గుమ్మడి నర్సయ్య స్వగృహంలో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు సేమియాను సేవించారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా టేకులగూడెం గ్రామాభివృద్ధికి తాను తోడ్పాడు అందిస్తానని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, పెద్దబోయిన ఉమాశంకర్, మేదరి వీరప్రతాప్, ఎండీ.యాకూబ్ అలీ, గుగులోత్ భీముడు, దారావత్ వినోద్, జానీ, అనీఫ్, తాజుద్దీన్, మజీద్‌పాషా, హట్కర్ రాంబాబు, సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ నాయకులు గుమ్మడి ప్రదీఫ్,గుమ్మడి అరుణ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోటమైసమ్మతల్లి బ్రహ్మోత్సవాలు

- అన్నదానం నిర్వహించిన మార్గదర్శిని స్కూల్ యాజమాన్యం

టీ మీడియా, మార్చి 31,సింగరేణి(కారేపల్లి) :

కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయంలో సోమవారం దేవదాయశాఖ ఆధ్వర్యంలో పవిత్ర బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. పందలాది మంది భక్తులు తరలి వచ్చిన ఈ వేడుకలను మంగళతోరణం, ఆఖండ దీపాస్థాపనంతో వేదపండితులు ప్రారంభించారు. ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు,డాక్టర్ విజయలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, అమృత మహామృత్యుంజయ పాశుపత హోమం ను నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఇల్లందు మార్గదరిని విద్యా సంస్థల యాజమాన్యం, ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ కరవెండి వేణుగోపాల్ గుప్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం ను జిల్లా ఎండోమెంట్ సహాయ కమిషనర్ ఎం.వీరస్వామి, ఈవో కే.వేణుగోపాలచార్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాసశర్మ, ఆలయ ఇంచార్జీ పగడాల మోహన్‌కృష్ణ, పర్సా లలిత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం

టీ మీడియా మార్చి 31:ఎండపల్లి



తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు ఆర్థిక సాయం అందించిన ఎండపల్లి మండలం డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజెఎఫ్) ప్రెస్ క్లబ్ పాత్రికేయులు.మండలంలోని మారేడుపల్లి గ్రామానికి చెందిన బిట్టుకు తిరుపతి ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్నాడు తన భార్య కొద్ది రోజులక్రితం నుండి కనబడటం లేదని మనస్థాపం తొ, భార్య లేదని భాధతో అనారోగ్యానికి గురై ఇటీవల మరణించాడు. తనకు ఇద్దరు పిల్లలు కూతురు వర్షిణి,ఐదవ తరగతి, కుమారుడు అశ్విత్, రెండవ తరగతి మారేడుపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. అనాధలుగా మారిన పిల్లలు కు ఎండపల్లి డిజెఎఫ్, యూనియన్ ప్రెస్ క్లబ్ పాత్రికేయులు స్పందించి మానవత్వంతో సోమవారం చిన్నారులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారికి తోడుగ నిల్చారు.ఈ కార్యక్రమం లొ గ్రామస్థులు,డిజెఎఫ్ పాత్రికేయులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో ముస్లింలు ప్రార్థనలు

- వక్ఫ్‌బోర్డులో అన్యమతస్తుల జోక్యంపై నిరసన

టీ మీడియా, మార్చి 31,సింగరేణి(కారేపల్లి):

వక్ఫ్ బోర్డును కేంద్ర ప్రభుత్వం నిర్వర్యం చేసే విధంగా వక్ఫ్ చట్టం సవరణచేయాటాన్ని నిరసిస్తూ సోమవారం రంజాన్ ప్రార్థనలు సందర్భంగా ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కారేపల్లిలో ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి ఈద్గ వద్ద జరిగిన ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ముస్లింల మత, దాదృత్వ ఆస్తుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన వక్ఫ్ బోర్డులో ముస్లింమేతర వ్యక్తుల పెత్తనంను అనుమతి సహేతుకం కాదన్నారు. వక్ఫ్ అస్తులను ప్రభుత్వ భూములుగా చూపే కుట్రలో భాగమే కేంద్రం అమోదించిన వక్ఫ్ సవరణ బిల్లు అని అన్నారు. ముస్లిం, ఇతర మతాల మధ్య తీవ్ర ఆగాధం నెలకొల్పటానికి చేస్తున్న కుట్రను ప్రతి ఒక్కరు గమనించి సామరస్యంతో మెలగాలని కోరారు.

ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు

రంజాన్ సందర్భంగా కారేపల్లి మండలంలో ముస్లింలు కారేపల్లి ఈద్గా, జామే మసీద్‌ల వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం తమ పూర్వికుల ఆత్మ శాంతి కలగాలని, ముస్లిం స్మశాన వాటిక(ఖబరస్తాన్) కు వెళ్లి ప్రార్థించారు. రంజాన్ రోజున పేదలకు దానం చేస్తే అధిక ఫలం వస్తుందని, ఆదానాలు దెనసన్నిధికి చేరుతాయని ముస్లిం విశ్వాసం. దీంతో తమకు స్థాయి కి తగిన దానాలు చేశారు. ముస్లిం సోదరులను ఎస్సై ఎన్.రాజారాం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెల్పినవారిలో కాంగ్రెస్‌నాయకులు పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాప్, మల్లెల నాగేశ్వరరావు, డాక్టర్ పొలగాని శ్రీనివాస్ ఉన్నారు. ఈకార్యక్రమంలో జామేమసీద్ అధ్యక్షులు మున్నీరుద్దీన్, ఉపాధ్యక్షులు ఎస్‌కె.షపీ, ప్రధానకార్యదర్శి ఎండీ.యాకూబ్‌అలీ, కోశాధికారి ఎస్‌కె.సర్దార్, ముస్లిం పెద్దలు ఎండీ.బాబు, మహమ్మద్ పాష, ఎస్‌కె.గౌసుద్దీన్,ఎండీ.అనీఫ్, మతీన్, తాజుద్దీన్, ఖలీలుల్లాఖాన్, నజీర్, అంకుష్ పాల్గొన్నారు.

ఆహార భద్రత కాంగ్రెస్ కే సాధ్యం

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్

టీ మీడియా, మార్చి 31, వనపర్తి బ్యూరో :

తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం బడుగుల పార్టీగా ఇందిరమ్మ పాలన నుంచి మొదలుకుంటే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్ర ప్రజలకు శాశ్వతంగా ఆహార భద్రత పథకాన్ని ప్రవేశపెట్టి రేషన్ షాపుల ద్వారా ఉచితంగా ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం చరిత్రలో నిలిచిపోయిందని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలకు పిడిఎఫ్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఉగాది పండుగ రోజు హుజూరాబాద్ లో ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టి ఏప్రిల్ ఒకటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడు కోట్ల మంది తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన ఆనందాన్ని హర్షం వ్యక్తం చేశారు, రాష్ట్రంలో మొత్తం 89. 73 లక్షల తెల్ల రేషన్ కార్డులు కలిగిన దాదాపు 2,8 కోట్ల మంది లబ్ధిదారులు అదేవిధంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 30 లక్షల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం వల్ల మొత్తం సంఖ్య 3,10 కోట్లకు చేరిందని వీరికి అందరికీ ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు, ముఖ్యంగా ఈ పథకం శాశ్వతంగా కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు, అంతేకాక గతంలో పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు దొడ్డు బియ్యంతో దోపిడీ చేసిందని రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం అక్రమంగా బ్లాక్ మార్కెట్కు తరలి పోయిన కూడా పట్టించుకోలేదని కిలో పది రూపాయల నుంచి 20 రూపాయల వరకు అప్పటి ప్రభుత్వంలో దొడ్డు బియ్యం బ్రోకర్లు దళారులు కొనుగోలు చేసి రైస్ మిల్లు లో రీసైక్లింగ్ చేసిన ఘనత టీఆర్ఎస్ పార్టీకి దక్కిందని అన్నారు, అప్పటి దొడ్డు బియ్యం పంపిణీ వల్ల ప్రతినెల పదివేల కోట్ల రూపాయల నష్టం ప్రభుత్వానికి వాటిల్లుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం గమనించి ధనవంతులు శ్రీమంతులు తింటున్న సన్నబియాని పేద ప్రజలకు ఎందుకు ఇవ్వకూడదని పేద ప్రజల కష్టాలు నష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి రాష్ట్రంలోని మంత్రివర్గం లోని ప్రతి నియోజకవర్గంలోని శాసనసభ్యులు ప్రజలకు దొడ్డు బియ్యం పూర్తిగా రద్దు చేస్తూ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నరని ఆయన పేర్కొన్నారు, సన్న బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం గత వర్షాకాలం, యాసంగి కాలంలో సన్న వరి ధాన్యాన్ని పండించాలని రైతులను ప్రోత్సహించి పండించిన సన్న వడ్లకు గిట్టుబాటు ధరతో పాటు అదనంగా క్వింటాలకు 500 రూపాయల బోనస్ చెల్లించి సన్నరకం వడ్లను పండించడం వల్ల దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 24 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ప్రభుత్వం స్వీకరించిందని ఆయన పేర్కొన్నారు, వరి ధాన్యం పంట రాష్ట్రంలో విపరీతంగా రైతులు పండించడం వల్లనే సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వం చేపట్టిందని ఈ పథకాన్ని శాశ్వతంగా అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిపక్ష పార్టీలు స్వీకరించి ప్రభుత్వానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు, సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు వనపర్తి శాసనసభ్యులు పూడి మెగా రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కూరాకుల దంపతులను పరామర్శించిన మాజీ ఎంపీ నామ

టీ మీడియా,మార్చి31,ఖమ్మం :



జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ఆయన సతీమణి యాదమ్మ ప్రయాణిస్తున్న కారు ఖమ్మం నూతన కలెక్టరేట్ వద్ద రోడ్డు పై ఒక్కసారిగా గేదె అడ్డుగా రావడం తో కారు అదుపుతప్పి జరిగిన ప్రమాదం లో నాగభూషణం దంపతులు ఇద్దరికి స్వల్పంగా గాయాలు కాగా సోమవారం నాడు జిల్లా పర్యటన లో ఉన్న బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నేరుగా ఖమ్మం కార్పొరేషన్, మధురానగర్ కాలనీలోని నాగభూషణం నివాసానికి వెళ్లి ప్రమాదానికి గల కారణాలను, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించి, త్వరగా కోలుకోవాలిని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూరకుల కుమారులు వెంకట్, వలరాజు లతో పాటు తాళ్లూరి జీవన్ కుమార్, చిరుమామిళ్ళ నాగేశ్వరరావు, వల్లభనేని రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, గొల్లపూడి హరికృష్ణ, మొర్రిమెకల కోటయ్య, చిత్తూరు ఇందుమతి, భూక్య అశోక్, బానోత్ బాలాజీ, షేక్ మీరా, యువజన నాయకులు పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి సందేశ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులపై దాడులు అరికట్టాలి

టీ మీడియా,మార్చి31,భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది.పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిని పురస్కరించుకొని మండలంలోని పాస్టర్స్ అందరూ,విశ్వాసులు అందరు కలిసి శాంతిరాలిని నిర్వహించారు. దానిలో భాగంగా పాస్టర్ సజీవం మాట్లాడుతూ ఈనెల 24వ తారీఖున పాస్టర్ పగడాల ప్రవీణ్ ఆకస్మిక మరణాన్ని పురస్కరించుకొని మాట్లాడడం జరిగింది.పగడాల ప్రవీణ్ మరణం యాక్సిడెంటా,లేక హత్య అనే విషయం తెలియాల్సి ఉంది. ముఖ్యంగా సమాజంలో క్రైస్తవులకు,క్రైస్తవ పాస్టర్స్ సమాజానికి రక్షణ కరువైపోయిందని మాట్లాడారు. ప్రవీణ్ మరణం అది హత్య లేక యాక్సిడెంటా అనే విషయాన్ని పోలీసులు ఎంక్వైరీ చేసి సమగ్ర దర్యాప్తు చేసి నిజాలు తేల్చాలని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే ప్రభుత్వాలు కూడా క్రైస్తవులకు,పాస్టర్స్ కు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పాస్టర్ తిమోతి మాట్లాడుతూ పగడాల ప్రవీణ్ మరణం క్రైస్తవ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతి కి గురిచేసిందని, అలాగే క్రైస్తవులను దుఃఖ సంద్రంలోకి నెట్టివేసిందని, అలాగే క్రైస్తవులు ఒక ప్రముఖ క్రైస్తవ ప్రబోధకుడుని కోల్పోయిందని చెప్పారు. అలాగే పగడాల ప్రవీణ్ హత్య చేశారని అనుమానం ఉందని ఇంకా అనేక రకాలైనటువంటి అనుమానాలను తీర్చాల్సిన బాధ్యత పోలీసు శాఖకు ప్రభుత్వానికి ఉందని హితవు పలికారు. ఈ కార్యక్రమం అన్నాపురెడ్డిపల్లి హైస్కూల్ నుండి పోలీస్ స్టేషన్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ శాంతి ర్యాలీలో అనేకమంది క్రైస్తవులు, పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం అన్నాపురెడ్డిపల్లి పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

పల్లెబోయిన, ధనియాకుల కుటుంబాలకు మాజీ నామ పరామర్శ

టీ మీడియా,మార్చి31,రఘునాథపాలెం :

మండలం బూడిదెంపాడు గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు స్వర్గీయ శేషయ్య గారి సతీమణి పల్లె బోయిన పుల్లమ్మ పెద్దకర్మకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లెబోయిన చంద్రం, వాకదాని కోటేశ్వరరావు, వాకదాని పుల్లారావు తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పండితాపురం గ్రామానికి చెందిన ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు గారి తండ్రి వీరయ్య ఇటీవల చనిపోయారు. ఈ సందర్భంగా నామ సోమవారం నాడు వారి స్వగృహానికి వెళ్లి వీరయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, గొడ్డేటి మాధవరావు, రఘునాథ్ పాలెం మండలం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వీరు నాయక్, వల్లభనేని వెంకట అప్పారావు, కాకనబోయిన నాగేశ్వరరావు, మందా రామకృష్ణ, కొత్తపల్లి వీరభద్రం, తుమ్మలపల్లి వెంకటప్పయ్య, షేక్ పాషా, మంద గురవయ్య, మల్లాది ఉదయ్ కుమార్, మంద సురేష్, కామేపల్లి మండలంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసాద్, కామేపల్లి పిఏసిఎస్ మాజీ చైర్మన్ తీర్థాల చిదంబరం, వడియాల కృష్ణారెడ్డి, మల్లంపాటి శ్రీనివాసరావు, లకావత్ భీమా, యలమద్ది అప్పారావు, చల్లా హరి, దండగల దేవేందర్ తో పాటు నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి నియమాలు మార్పు

ముందు కస్టమర్లు చెక్ నంబర్, తేదీ, చెల్లింపుదారు పేరు, మొత్తం వంటి వివరాలను నిర్ధారించాలి. తద్వారా మోసం, లోపాలను తగ్గించవచ్చు.

వడ్డీ రేట్లలో మార్పులు:

ఇది కాకుండా, చాలా బ్యాంకులు తమ ఎఫ్‌డీ, పొదుపు ఖాతాల వడ్డీ రేట్లను మార్చవచ్చు. సేవింగ్స్ ఖాతా వడ్డీ ఇప్పుడు ఖాతా బ్యాలెన్స్‌పై ఆధారపడి ఉంటుంది. అంటే అధిక బ్యాలెన్స్‌లు మెరుగైన రేట్లను అందిస్తాయి. డిజిటల్ విప్లవం తీసుకురావడానికి, బ్యాంకులు వినియోగదారులకు అందించే ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ సేవలను అప్‌గ్రేడ్ చేస్తున్నాయి.

బ్యాంకులుసహాయం:

కస్టమర్ల ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి అనేక బ్యాంకులు %ూ×% చాట్‌బాట్‌లను ఉపయోగిస్తున్నాయి. డిజిటల్ లావాదేవీలను మరింత సురక్షితంగా చేయడానికి, బయోమెట్రిక్ ధృవీకరణ, రెండు-కారకాల ధృవీకరణ వంటి సేవలు ఏప్రిల్ 1 నుండి మరింత బలోపేతం చేయనున్నట్లు తెలుస్తోంది.

ఫస్ట్ బ్యాంక్ వంటి ప్రధాన బ్యాంకులు తమ కో-బ్రాండెడ్ విస్తారా క్రెడిట్ కార్డులను మారుస్తున్నాయి. టికెట్ వోచర్లు, పునరుద్ధరణ ప్రోత్సాహకాలు, రివార్డులు వంటి ప్రయోజనాలు నిలిపివేయనున్నాయి. యాక్సిస్ బ్యాంక్ ఏప్రిల్ 18 ను